కథ

# మనసు మనీషా

ఉషారాణి భాటియా

కస్తూరికి చిన్నప్పటి నుంచీ నోరు మెదపడం అంటే భయపడేది. అసలు ఈ అమ్మాయికి మాట్లాడడం వచ్చా అని అనుమానించేటంతగా మౌనంగా వుండేది. ఆమె పెరుగుతున్న కొద్దీ మూగతనం ఒక స్వభావం కాకుండా లక్షణమైపోయింది. మనసు విప్పి ఎవరితోనూ తన ఆలోచనలు, అనుమానాలు, ఆశలు పంచుకునేది కాదు. ఎవరూ ఆమెకి సన్నిహితంగా రాలేకపోయారు. అందుకని ఆమెకి స్నేహితులు ఎక్కువ మంది లేరు. కస్తూరి మనసులో ఏముందో తెలుసుకోవడం కష్టం అని తల్లిదండ్రులే మదనపడేవారు.



కస్తూరి ఒక మధ్యతరగతికి చెందిన కుటుంబంలో పుట్టింది. ఇద్దరు అన్నలకి, ఒక అక్కకి వివాహలయి స్థిరపడ్డారు. తల్లిదండ్రులకి మిగిలిన బాధ్యత ఇక కస్తూరియే. కాలేజీ చదువు పూర్తిచేసి, టీచర్స్ ట్రయినింగు ముగించింది. దగ్గరలో వున్న స్కూలులో ఉద్యోగం దొరకనందువల్ల ఇంట్లోనే వుంటోంది. చామనఛాయ రంగు, పెద్ద కళ్లు, అంత పొడవుగా లేకపోయినా, సన్నగా నాజుకూగా వుంటుంది. కళ్లు తిప్పుకోలేనంత అందం లేకపోయినా, ఆకర్షణీయంగా వుంటుంది. కూతురికి ఉద్యోగం దొరకగానేపెళ్లి చేయాలని తల్లిదండ్రులు నిశ్చయించుకున్నారు. కస్తూరి దగ్గర వాళ్లు ఆ విషయలేమీ దాచలేదు. స్వయంగా వరుడిని ఎన్నుకునే స్వభావం ఆమెది కాదని తెలిసి, తామే వరుడిని ఎంచే నిర్ణయానికి వచ్చారు.

అది సంవత్సరాది పండుగ రోజు. ఆ రోజు ఇంట్లో అంతా సరదాగా బీచికి వెళ్లారు. కస్తూరికి తల్లి బిగించి జడ వేసి తలనిండా మల్లెపూలు తురిమింది. శనగలు తింటూ గాలి పీలుస్తున్న వారికి స్నేహితులు కనపడ్డారు. అదేమిటి కస్తూరికి అంత బిగించి జడవేశారు? అట్లకాడలాగుంది. అంతే! కస్తూరి ముఖం ఎర్రబడి, కంట్లో నీళ్లు తిరిగాయి. అలాగే మరో రోజు ఇంకొక సంఘటన జరిగింది. బంధువుల ఇంట్లో పెళ్లి జరిగితే, కస్తూరికి బలవంతంగా నెక్లెసు వేసింది తల్లి. పెళ్లికి ఎంతో మంది వచ్చారు. కస్తూరి కుటుంబ డాక్టరుగారు కూడా వచ్చారు. పెద్దాయన. నవ్వుతూ జోక్సు వేస్తూ మాట్లాడేవారు. కస్తూరిని చిన్నప్పటి నుంచీ ఎరుగుదురు. అందుకనే చనువుగా కస్తూరి భుజం మీద చేయివేసి ''ఏయ్! ఈ నెక్లెసుకి నీ మెడ తగిలించినట్లుగా వుందిగాని, ఇది నీ మెడకి అలంకారంగా లేదు'' అన్నారు. అంతే! కస్తూరి డీలా పడిపోయింది. ప్రతి చిన్న విషయం మనసుకు పట్టించుకొని గంభీరంగా ఆలోచించేది. నవ్వుతూ దులుపుకొని తిరిగేది కాదు. బట్టల విషయంలో శ్రద్ధ తీసుకునేది కాదు. లేతరంగు చీరలు కట్టుకొని, నగలు పెట్టుకోవాలనే సరదా లేకుండా నిర్లిప్తంగా వుండేది. కూతురు ఏదయినా ఆశ్రమంలో చేరిపోతుందేమోనని తల్లిదండ్రులు భయపడేవారు. లేనిపోనివన్నీ ఊహించుకొని బాధపడకండి. త్వరగా పెళ్లి చేసేయండి. సర్దుకుంటుంది. ఉద్యోగం అంటూ వాయిదా వేయండి'' అని నలుగురూ వారికి సలహా ఇచ్చారు.

ఆ సంవత్సరం కస్తూరికి కాస్త దగ్గరలో వున్న స్కూలులో ఇంగ్లీషు టీచరు పని దొరికింది. ఇంగ్లీషు నేర్పడం తనకి ఇష్టం. జీతం కూడా బాగుంది. కస్తూరిలో ఇప్పుడు కొంత మార్పు వచ్చింది. ముఖంలో కళ, మాటల్లో తృప్తి, నడవడికలో ఉత్సాహం వచ్చాయి. రంగు చీరలు కట్టుకోవడం, ఎవరైనా అతిథులు వస్తే నవ్వుతూ పలకరించడం, ఇంట్లో చురుగ్గా పనులు చేయడం ప్రారంభించింది. మునుపు కస్తూరిని చూసి విమర్శించే వారు ఇప్పుడు ఆగి ఆమెని గమనిస్తున్నారు. కొంత ఆశ్చర్యం, కొంత ఆనందంతో ఆమెని ప్రోత్సహించారు. స్నేహం కలుపుకోవడానికి ప్రయత్నించారు. ఆ ప్రయత్నం కొంత కస్తూరి వైపు నుంచి కూడా రాసాగింది.

కస్తూరి తల్లిదండ్రులు పెళ్లి ప్రయత్నాలు చురుగ్గా చేయనారంభించారు. బంధువులతో, స్నేహితులతో చెప్పారు. పేపర్లలో వెతికారు. ఒకసారి పేపర్లో ప్రకటన కూడా చేశారు. పెళ్లి కొడుకులు వరుసగా వచ్చి క్యూలో నిలబడలేదు గానీ, పరిస్థితి అంత నిరుత్సాహంగా కనపడలేదు. కస్తూరి సంపాదిస్తోందని ముందుకు వచ్చిన వారు కొందరయితే, ఆమె ఆకర్షణీయంగా లేదని వెనక్కి తగ్గిన వారూ లేకపోలేదు. చదువు సంధ్యలుండి కూడా ఉద్యోగం దొరకని వారు కొందరయితే, చదువుకోకపోయినా వ్యాపారం చేస్తున్న వారు కొందరు ముందుకి వచ్చారు. కస్తూరి తన సొంత బుద్ధితో ఏమీ నిశ్చయం చేసుకోలేకపోయింది. అక్కలూ, అన్న తల్లిదండ్రులు వాళ్లకి తోచినంతలో సలహాలు ఇచ్చారు. చివరికి ఒక మధ్య తరగతి కుటుంబంలో మామూలు కుటుంబ సభ్యులున్న ఇంట్లో కస్తూరి కోడలుగా ఎన్నిక అయింది.


కస్తూరి భర్త ఒక ప్రైవేట్ కంపెనీలో పనిచేస్తున్నాడు. అద్దె ఇల్లు. అత్తగారు, స్కూల్లో చదువుతున్న ఒక మరిది ఇంట్లో సభ్యులు. కస్తూరి ఉద్యోగం మానలేదు. ఇంటి పనంతా అత్తగారు చూసుకునేది. కస్తూరి దైనందిన జీవితంలో అట్టే తేడా రాలేదు. అత్తగారికి పనుల్లో సహాయం చేసేంది. భర్తని అర్థం చేసుకొని, జీవితం ఒడిదుడుకులు లేకుండా సాగిపోవాలని ప్రయత్నించేది.

కస్తూరి తల్లి కాబోతోందని తెలిసి ఇటు తల్లిదండ్రులు, అటు అత్తగారి వైపు వారూ చాలా సంతోషించారు. కస్తూరికి కూతురు పుట్టింది. ప్రభావతి అని పేరు పెట్టారు. ఉద్యోగం చేస్తూ వుండడం వల్ల, కస్తూరి పని పెరిగింది. అత్తగారు ఎంత సహాయం చేసినా, పిల్లతో ఆమె సతమతమయిపోయేది. పెళ్లికాకముందు వున్న మౌనవ్రతం, దిగులు పోయి, అకారణంగా కోపం రావడం, విసుక్కోవడం ఎక్కువయ్యాయి. భర్తతో వాదనలోకి దిగేది. అత్తగారి మాటలు, సలహాలు పట్టించుకోవడం తగ్గించేసింది. పుట్టింటికి రాకపోకలు వున్నా మునుపటి ఆప్యాయత, అన్యోన్యత తగ్గుముఖం పట్టాయి.

కస్తూరి అత్తగారికి జబ్బుచేసింది. నెల రోజులు స్కూలుకి శలవు పెట్టి కస్తూరి ఆవిడని శ్రద్ధగా చూసుకుంది. ఇంటిపనీ, పిల్లపనీ వున్నా, ఆమెని శ్రద్ధగా చూసుకొని సేవ చేసింది. కస్తూరి మనసుని అర్థం చేసుకున్న భర్త, అత్తగారు ఆమెని గౌరవించి, కృతజ్ఞాతా భావంతో చూశారు. శరీర శ్రమ, మనసుకి అలసట తోచినా కస్తూరి సంబరపడిపోయింది వారి వైఖరి చూసి.

కానీ కాలం ఒకలా వుండదు కదా. వెలుతురు వున్న చోట చీకటి వుంటుంది. సుఖం వున్నచోట దుఃఖం వుంటుంది. ఆశలున్న చోట నిరాశలూ వుంటాయి. కస్తూరి స్కూల్లో చేరుదామనుకునే సమయానికి అత్తగారి ఆరోగ్యం దెబ్బతింది. ఆమెకి కనుచూపు బాగా క్షీణించి ఇతరుల మీద పూర్తిగా ఆధారపడే స్థితికి వచ్చింది. కుటుంబ స్తోమత మేర వారు డాక్టర్ల చుట్టూ తిరిగారు. కానీ పరిస్థితి ఆశాజనకం కాలేదు.

కస్తూరి ఉద్యోగం మానేసింది. ఇంట్లో చేతినిండా పని వున్నా, చేతిలో నిండుగా డబ్బు, మనసుకి మార్పునిచ్చే ఉద్యోగం ఆమెకి కరవయ్యాయి. ఇంట్లో ఖర్చులు పెరిగాయి. ఆదాయం తగ్గింది. అత్తగారికి వైద్యం చేయించాలి. మరిది చదువు కొనసాగాలి. పిల్ల ఎదిగి, అవసరాలు పెరుగుతున్నాయి.






కస్తూరికీ భర్తకి మధ్య తగాదాలు రాలేదు కానీ కొంత ఎడం ఏర్పడింది. "నీ కెప్పుడూ ఆలోచనలే! అదే సగం జబ్బు" అన్నాడు ఒకసారి విసుగ్గా. "ఈ ఇంట తలుపులుతెరిచే వున్నాయి. నీ ఇష్టం" అన్నాడు ఇంకోమారు కోపంగా. వాగ్వివాదాలు వస్తే పోట్లాడే వాడు. మళ్లీ ప్రేమగా దగ్గరకి తీసుకునేవాడు. ఓదార్చే వాడు. కస్తూరి మనసు సున్నితమయిందని, ఆమెని గాయపరుస్తున్నాని అతను గ్రహించేవాడు కాదు.

ఆవేళ కస్తూరి మనసు ఏం బాగాలేదు. ఇంట్లో జబ్బులూ, మందులూ, కూతురు చదువుకోనని గోల- కస్తూరికి ఏదో ఒంటరిగా, దిగులు అనిపించింది. సాయంత్రం ఇంటి దగ్గర పార్కుకి వెళ్లి కూర్చుంది. కనుబొమలు ముడిపడ్డాయి. శరీరమంతా ఒణుకు పుట్టి, జ్వరం వచ్చినట్లుంది. కళ్లు చెమర్చాయి. తనెందుకింకా బ్రతికి వుంది? రేపు తను లేకపోతే దుఃఖించేదెవరు? ప్రభని చూసుకునేందుకు తండ్రి వున్నాడు. మొండి పిల్లే గాని తెలివైంది. చదువు కుంటుంది. అంత దుఃఖంలోనూ కాస్త ధైర్యం పుంజుకుంది. మనసు లోపల, ఇక తను ఈ జీవితా నికి వీడ్కోలు చెప్పాలి. ఈ బండినింక లాగలేదు. ఏ కోణం నుంచి చూసినా, కాస్తంత వెలుగు, ఆశ కనపడడంలేదు. చీకటిలో కూపంలో కూరుకుపో యినట్లు ఊపిరాడడం లేదు. కస్తూరికి దగ్గు వచ్చింది.

అప్పుడే వినపడింది ఆ కంఠం.

"మనీషా బంతి పట్టుకో"

కస్తూరి తలతిప్పి చూసింది. సరిగ్గా ప్రభ వయసు పిల్ల. ఎటో చూస్తోంది. ఆ పిల్ల చూపులు బంతి వస్తున్న వైపు లేవు. బంతి పట్టుకోవడానికి చేతులెత్తింది కానీ అవి మరో వైపుకి తిరిగి వున్నాయి. పిల్లకి ఎదురుగా ఒక స్త్రీ నిలుచుని వుంది. సిల్కుచీర, భుజాల వరకు పడుతున్న జుత్తు, అధునాతనంగా వేసుకున్న దుస్తులు, తన వయసే వుంటుంది అనుకుంది కస్తూరి. వారిద్దరి వంక కుతూహలంగా చూస్తూ తనని కలవరపెడు తున్న ఆలోచనలకి దూరమయింది.

తల్లి ఎంత రెట్టించి పిలిచినా ఆ పిల్ల వైఖరిలో మార్పురాలేదు. ఎదురుగా వస్తున్న బంతిని పట్టు కోలేకపోయింది. అసలు ఆ బంతి ఎటు పోతుందో కూడా గమనించలేదు. ఆకాశం వంక చూస్తోంది. చెట్ల వంక చూస్తోంది. కింద గడ్డిని బొటన వేలితో రాస్తుంది. కస్తూరి యాంత్రికంగా లేచి వారి వైపు నడిచింది.

ఆ పిల్ల తల్లి కస్తూరిని చూసి నవ్వుతూ పలక రించింది. "మీరూ దగ్గరలోనే వుంటున్నారా?' అడిగింది. కస్తూరి జవాబుకి ఎదురుచూసి మరి కొన్ని ప్రశ్నలు వేయలేదు.


"నా కూతురు మనీషా. స్పెషల్ స్కూలుకి వెళుతోంది. రోజూ సాయంత్రం ఇలా పార్కుకి తీసు కెళ్లమని అడుగుతుంది. బంతి ఆట ఇష్టం" ఆమె ముఖం కళకళలాడుతోంది. కూతురి భుజం చుట్టూ ప్రేమగా చేయి వేసి ఆమె ముందుకి నడిచిపోయింది.


కస్తూరి ఆశ్చర్యంతో బొమ్మలా నిలుచుండిపో యింది. ఆ పిల్ల మామూలుగా లేదనీ, బుద్ధి, గ్రహణ శక్తి లాంటి పరిపక్వత చెందలేదని అర్థం చేసుకోవడానికి ఎక్కువ సేపు పట్టలేదు. తల్లి అంత నవ్వుతూ ఎలా వుంది? ఇలాంటి ఆడపిల్లని పెంచడం ఎంత కష్టం? జీవితాన్ని ఆమె ఓర్పుగా, నవ్వుతూ అంగీకరించింది.

ప్రపంచంలో ఎంత దుఃఖం వుంది? తను ఎందుకు తన సమస్యల్ని నవ్వుతూ అంగీకరించలే కపోతోంది? దేవుడు తనకి అన్యాయం చేయలేదా? అదృష్టం ఇవ్వకపోయినా దురదృష్టం కలిగించ లేదు. జీవితమంటే స్వర్గమూ కాదు. నరకమూ కాదు. ఆలోచనలు, దృష్టి కోణమూ,మనసూ సరిగ్గా వుంచుకుంటే జీవితంలో రాజీ పడగలము. ఒక్క సర్దుపోవడమే జీవితం కాదు. ఉన్న జీవి తంలో మంచిని చూడడం, ఏరుకోవడం, అలా ఏరుకున్న వాటితో తృప్తిపడడం అదే జీవితం!

ఆరోజు కస్తూరి ఇల్లు చేరగానే అల్లరి చేస్తున్న కూతుర్ని ఎందుకు దగ్గరకి తీసుకుందో అర్థం కాక ఆశ్చర్యంగా చూస్తూ వుండిపోయాడు భర్త.

★




కాకతీయ గడపలో కాలు పెట్టండి
మీ గుమ్మానికి కళ్యాణ తోరణం కట్టండి

కాకతీయ మ్యారేజెస్ ప్రై. లిమిటెడ్
103, 109 & 203, విజయశ్రీ అపార్ట్‌మెంట్స్, చర్మాస్ వెనుక, అమీర్‌పేట్, హైదరాబాద్ - 500 073.
ఫోన్ : 040-2374 7777, 09396 999 999


శ్రీమతి & శ్రీ చిరంజీవి యలమంచి

FREE online registration & Free search

AN ISO 9001:2000 ORGANISATION
www.kaakateeya.com
www.telugumarriages.com
www.kannadamarriages.com
www.tamilmarriages.com

| | | | |
|---|---|---|---|
| అమీర్‌పేట్ | 098481 55222 | చెన్నై (అన్నానగర్) | 093839 99999 |
| కూకట్‌పల్లి | 093913 11444 | (చెన్నై) టి. నగర్ | 093400 99993 |
| ఆర్‌టిసి క్రాస్ రోడ్స్ | 099855 47475 | (చెన్నై) పోరూర్ | 093855 99077 |
| దిల్‌సుఖ్‌నగర్ | 098485 66733 | (చెన్నై) తాంబరం | 093400 99993 |
| విజయవాడ | 093922 92939 | బెంగుళూరు | 093429 39345 |
| గుంటూరు | 098485 35375 | జయానగర్ | 093429 39343 |
| తెనాలి | 098480 31931 | మైసూరు | 093429 39342 |
| విశాఖపట్నం | 098481 63833 | కోయంబత్తూరు | 093457 94668 |
| రాజమండ్రి | 098485 35377 | సేలం | 093855 99066 |
| కాకినాడ | 098483 37378 | మధురై | 093603 35233 |
| ఖమ్మం | 093470 59988 | వెల్లూర్ | 093449 94400 |
| ఒంగోలు | 098487 11223 | తిరుచి | 098428 01111 |
| నెల్లూరు | 098481 97222 | పాండిచ్చేరి | 098421 27777 |
| తిరుపతి | 098485 35378 | ఈరోడ్ | 093855 99011 |
| కర్నూల్ | 093900 33815 | అనంతపూర్ | 093460 09348 |

www.kaakateeya.com